పత్రికా ప్రకటన

ఎక్సైజ్ పోలీసులు నాటుసారా, మద్యం అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి... పకడ్బందీ చర్యలు చేపట్టాలి..... కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు.

- వ్యవస్దలో(System) మార్పు రావాలి.
- పెండింగ్ కేసులలో త్వరితగతిన దర్యాప్తు లు చేపట్టాలి.
- పనితీరు మెరుగుపరుచుకోవాలి.... నిజాయితీగా పని చేయాలి.
- అందరూ కలిసి బాగా పని చేయాలి.....విధుల్లో బాగా పనిచేసే వారికి 100 శాతం సపోర్టు(మద్దతు) ఇస్తాం.
- నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ ఉల్లంఘన క్రింద చర్యలు తీసుకుంటాం.

కర్నూలు, మే 16. పెండింగ్ కేసులలోని ముద్దాయిలకు త్వరితగతిన శిక్షలు పడినప్పుడే నేర తీవ్రత తగ్గుతుందని కర్నూలు జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు అన్నారు.

కొత్తగా ఏర్పడిన స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో క్రింద పని చేసే సిబ్బందితో శనివారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు, ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీ జి. చెన్నకేశవరావు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గౌతమిసాలి ఐపియస్ గారు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీలత గారులతో కలిసి ఎక్సైజ్ శాఖ పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు మాట్లాడుతూ....శాండ్ - లిక్కర్ అక్రమ రవాణా, నాటుసారా తయారీలను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఎన్ ఫోర్సుమెంట్ బ్యూరో(SEB) కు ఆయా జిల్లాలను బట్టి ఎస్పీలను,అదనపు ఎస్పీలను ప్రత్యేకంగా నియమించారన్నారు.

పెండింగ్ కేసులు, దర్యాప్తులు, ఇల్లిగల్ యాక్టివిటిస్ కట్టిడికి చేయాల్సిన వాటి గురించి స్పెషల్ ఎన్ ఫోర్సు మెంట్ బ్యూరో క్రింద పని చేసే సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు.

నంద్యాల, కర్నూలు, ఆత్మకూరు, ఆదోనిల లో ఎక్కువగా కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. త్వరితగతిన దర్యాప్తులు చేపట్టాలన్నారు. ప్రతి రోజు పోలీసుల మాదిరిగా డైలీ సిచువేషన్ రిపోర్టు(DSR) చేసిన వర్క్ రివ్యూ ఇవ్వాలన్నారు. రోజు వారీగా ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఎక్సైజ్ పోలీసులకు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి చేసిన వర్క్ గురించి ఆరా తీసి, టెలి కాన్ఫరెన్సు కూడా తీసుకుంటామన్నారు.

పెండింగ్ లో ఉన్న కేసులను ఒక వారంలోగా అన్నింటికి చార్జీషీట్ లు తయారు చేయాలన్నారు. కేసుల ట్రయల్స్, ముద్దాయిలకు శిక్షలు పడేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పొరుగు రాష్ట్రాల నుండి మద్యం అక్రమరవాణాను కట్టడి చేయాలన్నారు. మొబైల్ పార్టీలు, స్క్వాడ్ లు చెక్ పోస్టులలో బాగా పని చేయాలన్నారు.

పని తీరులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితులలో సహించేది లేదన్నారు. జిల్లాలో జరిగే పూర్తి సమాచారం నా దృష్టికి వస్తుందన్నారు. స్పెషల్ బ్రాంచ్ ప్రత్యేక నిఘా ఉందన్నారు. సిబ్బందికి తెలిసి కూడా ఎక్కడైనా ఇల్లిగల్ యాక్టివిటిస్ జరుగుతున్నట్లయితే ఎస్పీ గారి స్పెషల్ టీం వెళ్ళి దాడులు చేసి , అక్కడి అధికారులపై క్రమశిక్షణ ఉల్లంఘన క్రింద చర్యలు తీసుకుంటామన్నారు. ఏయే స్టేషన్ లలో ఎంతమంది ఉంటున్నారు. వారి పని చేసే విధుల గురించి తెలుసుకుని ఇప్పటి నుండి పని తీరులో మార్పు రావాలన్నారు.

ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీ జి. చెన్నకేశవరావు మాట్లాడుతూ.... పాతనేరస్తులు, అలవాటు పడిన నేరస్తులను పట్టుకునేందుకు దర్యాప్తులను వేగవంతం చేయాలన్నారు.

అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గౌతమి శాలి గారు మాట్లాడుతూ.... ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల లలో ఎంతమంది విధులలో ఉన్నారు, పని చేసే సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీ డి వి రమణ మూర్తి, ఎస్పీగారి పిఎ శ్రీ నాగరాజు ,ఎస్సైలు శ్రీ పులిశేఖర్, శ్రీ వెంకటేశ్వర్ రావు, ఎక్సైజ్ పోలీసు అధికారులు , ఎక్సైజ్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం నుండి జారీ చేయడమైనది.